RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 262 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, ఏప్రిల్,15, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 262 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, April, 15, 2026 | PAGES : 8 RS : 4 /- |




## ఇరాన్‌తో చర్చలు సానుకూలమే..

**బంతి వారి కోర్టులోనే ఉంది అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్**

ఢిల్లీ,:ఇరాన్‌తో అణు కార్యక్రమంపై జరిపిన చర్చల్లో గణనీయ మైన పురోగతి సాధించామని, అయితే కీలకమైన డిమాండ్ల విషయంలో వాషింగ్టన్ పట్టువీడక పోవడంతో ఒప్పందం కుదరలేదని అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ తెలిపారు. పాకిస్థాన్‌లో అత్యున్నత స్థాయిలో జరిగిన ఈ చర్చలు ఫలప్ర దం కాలేదని ఆయన స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. అమెరికా, ఇరాన్ ప్రభుత్వాలు ఇంత ఉన్నత స్థాయిలో సమావేశమవడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు.

## అంబేద్కర్‌కు ప్రధాని మోదీ నివాళి



**ఖర్గేతో కాసేపు ముచ్చట్లు..**

న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఇవాళ. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ఆవరణలోని ప్రేరణా స్థల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ప్రగతిశీల సమాజం నిర్మాణం కోసం అంబేద్కర్ ఆశయాలు నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని అన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా కూడా నివాళి అర్పించారు.



## భానుడు భగభగ

**అల్లాడుతున్న ప్రజలు**
**40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు**
**బయటకు రావాలంటేనే జంకుతున్న జనం**

వరంగల్,,తెలంగాణ దిశ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడంతో నిప్పుల కొలిమిని తలపిస్తోన్నది. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వ్యాపారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం కాకముందే రోడ్లు నిప్పుల కొలిమిలా మారుతుండడంతో జనజీవనం స్తంభించిపోతున్నది.




## అమెరికా, ఇరాన్ మధ్య రెండో రౌండ్ చర్చలు

**ఇస్లామాబాద్ లేదా జెనీవాలో మీటింగ్ !**

న్యూఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య పాకిస్థాన్‌లో రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉన్నది. రెండు దేశాల ప్రతినిధిలు గత వారం ఇస్లామాబాద్‌లో భేటీ అయిన విషయం తెలిసిందే. అయితే మొదటిసారి జరిగిన చర్చ ల్లో శాంతి ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షు డు జేడీ వాన్స్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీంతో ఆ చర్చలు అసమగ్రంగా ముగిశాయి. ఇక సీజ్‌ఫైర్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మరోసారి అమెరికా, ఇరాన్ చర్చల ప్రక్రియపై సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.



- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు.



## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

**గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది**
**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు.



## రేవంత్ జీడీపీ ఫార్ములా వర్కౌటవుతుందా..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు భారత రాజకీయాల్లో ఒక సెన్సిటివ్ వార్ జోన్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం జనగణన తర్వాత 50 శాతం సీట్ల పెంపు ఫార్ములాతో వడివడిగా అడుగులు వేస్తోంది. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ధ్వజమెత్తుతున్నారు. కేవలం సీట్ల పెంపు అనేది అంకెల గారడీ మాత్రమేనని, ఇది దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న అభ్యంతరాలు, ఆయన ప్రతిపాదిస్తున్న జీడీపీ ఫార్ములా ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కేంద్రం ఆలోచిస్తున్న 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనను రేవంత్ రెడ్డి పూర్తిగా తోసిపుచ్చు తున్నారు. అందరికీ సమానంగా సీట్లు పెంచినప్పటికీ, అంతిమం గా ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యమే కొనసాగుతుందని ఆయన విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాదిలోని కేవలం నాలుగు రాష్ట్రాల ఎంపీ సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తే, అది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు జనాభా నియంత్రణ పాటించాయి. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అద్భుత ప్రగతి సాధించాయి. ఇప్పుడు కేవలం జనాభా తక్కువగా ఉన్నారనే కారణంతో పార్లమెంట్‌లో మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అంటే.. క్రమశిక్షణతో ఉన్నందుకు మాకు ఇస్తున్న శిక్షా? అని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ సంక్లిష్ట సమస్యకు రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన, హేతుబద్ధమైన పరిష్కారాన్ని ప్రతిపాదించారు.



## పవర్ ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు

**9 మంది కార్మికులు మృతి, 30 మందికి తీవ్ర గాయాలు**

**శక్తి జిల్లా,ఏప్రిల్,14:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ప వర్ ప్లాంట్‌లోని బాయిలర్ పేలిన ఘటనలో 10 మంది మరణించగా, 40 మంది గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈఘటన ఛత్తీస్‌గఢ్, శక్తి జిల్లా, సింగితారి గ్రామ సమీపంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జరిగింది. ప్రాథమిక సమాచా రం ప్రకారం.. పవర్ ప్లాంట్‌లోని బాయిలర్ ఉన్నట్లుండి పేలిపోయింది. ఘటన జరిగినప్పుడు చాలా మంది కార్మికులు పరిశ్రమ లోపల పని చేస్తున్నారు. ఈపేలుడు భారీగా ఉండటంతో అక్కడపని చేస్తున్న కార్మి కుల్లో 10మంది మరణించారు. మరో 30 నుంచి 40 మంది వరకు గాయపడ్డారు. ఈఘటనతో అక్కడ తొక్కిసలాట లాంటిపరిస్థితి తలెత్తింది. పేలుడు జరగడంతో అక్కడి కార్మికులు పారిపోయేందుకు ప్రయత్నిం చగా,ఇంకొందరు గాయపడ్డట్లు తెలుస్తోంది.ఘటనపై సమాచారం అందు కున్న పోలీసులు,అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డవారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలోచాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలు స్తోంది. ఇంకాసహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదం జరిగినప్రదేశంలో దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి.

# అంబేద్కర్, పూలేల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







**కీసర, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** :భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారు చూపిన మార్గంలో మనందరం నడవడమే వారికి మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పా రామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ లో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగానే కాక ఆయన గురువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే గారు కలలు కన్న ఆశయలను సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కలలు కన్న భారత దేశాన్ని నిర్మించడానికి యువత ముందుకు రావాలి. విద్య, సామాజిక న్యాయం, చైతన్యం, హక్కుల పరిరక్షణ---ఇవి అంబేద్కర్ చూపిన మార్గాలనీ.. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే మనం మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకపోయిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ ఈగ శ్వేత రాజు, కీసర గుట్ట దేవాలయ కమిటీ మాజీ సభ్యులు ప్రసాద్ గౌడ్, జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం,ఆర్జికే మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు, గౌరవ అధ్యక్షులు అబ్బులు, ప్రధాన కార్యదర్శి సానాధి సాయిబాబు, రాజేంద్ర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలాటి రాజు, కోశాధికారి చెన్నయ్య, మాజీ అధ్యక్షురాలు రూప చంద్రమౌళి, మాల సంఘం సభ్యులు రాధాక్రిష్ణ , వినాయక రావు, బ్యాగరి సంజీవ రావు, శ్రీనివాస్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీల్లో వాణిజ్య దుకాణాల వేలం

## - 12 కాలనీల్లో 892 షాపులు రెండు విడతలుగా వేలం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** : మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీల్లో ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణాలను వేలం ద్వారా కేటా యిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టం చేశారు. ఈ నెల 15, 17 తేదీలలో ఈ వేలం నిర్వహించ నున్నట్లు తెలిపారు. మొత్తం 12 డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీల్లో ఉన్న 892 వాణిజ్య సముదాయాల దుకాణాలను రెండు విడతలుగా వేలం వేయనున్నారు. ఇందులో ఏప్రిల్ 15న నిర్వహించే వేలంలో రాంపల్లి, చెంగిచెర్ల నగర్, శ్రీరామ్ నగర్, కోముల వంటి ప్రాంతాలకు చెందిన దుకాణాలు ఉండగా, ఏప్రిల్ 17న తూకుంట, మురహరిపల్లి ప్రాంతాల్లోని దుకాణాలను వేలం వేయనున్నారు. వేలం ప్రక్రియలో పాల్గొనదలచిన వారు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యగా రూ. 35 వేల ఈఎండి చెల్లించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వేలం నోటిఫికేషన్‌లో పేర్కొన్న అప్సెట్ ధరకు ప్రతి వేలం పెంపు కనీసం రూ.50 చొప్పున ఉండనుందన్నారు. ప్రతి దరఖాస్తుదారుడు మూడు దుకాణాలకు మాత్రమే బిడ్ వేయవచ్చునని అధికారులు తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే దుకాణం కేటాయింపు జరుగుతుందన్నారు. దుకాణాలు "ఉన్నది ఉన్నట్లు" విధానంలోనే కేటాయించబడతాయని స్పష్టం చేశారు. వేలంలో గెలిచిన వారు మూడు రోజుల్లోపు లీజ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. నిర్ణీత సమయంలో చెల్లించని పక్షంలో ఈఎండి డిపాజిట్ తిరిగి ఇవ్వబడదని తెలిపారు. ఈ వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ ఆస్తులను పారదర్శకంగా వినియోగించడంతో పాటు స్థానికులకు వ్యాపార అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** :దళితులు, గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, రీజినల్ ట్రాన్స్ పోర్టు అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని, రాజ్యాంగంలో ఆయన ఇచ్చిన అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారన్నారు. కుల, మత నిర్మూలన గావించి సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల వల్ల బడుగు బలహీన వర్గాల వారు కూడా అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వర్గాల వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ రాజేష్ కుమార్, ఎసిపి వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఎంఆర్ఓ పూల్ సింగ్, డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్డిఎం శివ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, కుల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ జెయు హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా గణపనేని చంద్రశేఖర్



**హన్మకొండ, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ) :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా గణపనేని చంద్రశేఖర్‌ను నియ మించి నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు గణపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. అలాగే టీఎస్ జెయు సంస్థను మరింత బలోపేతం చేస్తూ జర్నలిస్టుల ఐక్యత కోసం పని చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరి హరికృష్ణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ నియామకంపై పలువురు జర్నలిస్టులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవం










**కీసర, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** :శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన తిరు కళ్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నవకలశాభిషేకం, శ్రీ సుదర్శన నారసింహ హోమం అనంతరం స్వామివారి తిరు కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆనవాయితీ ప్రకారం మల్లారపు లక్ష్మీనారాయణ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ మహోత్సవంలో ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఐఏఎస్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి ప్రముఖులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో ఆశీర్వచనం అందజేశారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పోస్తూ భక్తిశ్రద్ధలతో సేవలు నిర్వహించారు. అదే విధంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి, ఇతర భక్తులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు రావాలి: కొత్త రామారావు







**కాప్రా, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని సాయినగర్, పద్మశాలి టౌన్‌షిప్‌లలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణతో అభివృద్ధి చెందాలని పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలోని బీద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు లభిస్తున్న రిజర్వేషన్లు అంబేద్కర్ కృషి ఫలితమేనని తెలిపారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో భావనా రుషి ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ సీత ఆంజనేయులు, నవీన్ గౌడ్, మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జోగరావు, సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు రాజు, గజేందర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్‌లో డ్రైనేజీ పనులు ప్రారంభం

## - ప్రజా సమస్యకు తక్షణ పరిష్కారం






**మల్లాపూర్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ) :** మల్లాపూర్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ అన్నారు. బస్తి బాట కార్యక్రమంలో భాగంగా భవానినగర్ స్ట్రీట్ నెంబర్ 3, 15 ప్రాంతాలను సందర్శించిన సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ స్తంభించడంతో దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన నెమలి అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి వివరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులను వెంట తీసుకుని స్థలాన్ని పరిశీలించిన ఆయన, భవాని నగర్ ప్రాంతంలో కొత్త డ్రైనేజీ పైపుల ఏర్పాటు పనులను ప్రారంభింపజేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వసతులు అందించడం తన బాధ్యతగా భావిస్తూ, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ వాసులతో పాటు కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొయలకొండ రాజేష్, హరికృష్ణ, పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా గాంధీనగర్‌లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



**కాప్రా, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** :డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాప్రా గాంధీనగర్‌లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా రీసెర్చ్ స్కాలర్ పి. రాజీవ్ వక్తగా పాల్గొని అంబేద్కర్ జీవితం, ఆయన సామాజిక సేవలను విశదీకరించారు. అనంతరం గాంధీనగర్ నుంచి ఈసీఐఎల్ క్రాస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం గాంధీనగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు, స్థానికులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా గాంధీనగర్ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్ మహేష్, జి సత్యనారాయణ, జి బాలయ్య, జి కిష్టయ్య, దామోదర్ చారి, తన్నీరు శ్రీహరి, ఎన్ దశరథ్, రామ్ చందర్, జి నర్సింహా, డి లక్ష్మీనారాయణ, ఎన్ కుమార్, ఎన్ పద్మారావు, యేసుబాబు, మనోజ్, వికాస్, సాయి, డి దినేష్, జి శ్రీకాంత్, బి సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ నేతల నివాళులు



**ఏఎస్ రావునగర్, ఏప్రిల్ ,14, (తెలంగాణ దిశ)** : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బూత్‌లలో అంబేద్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ప్రత్యేకంగా జమ్మిగడ్డలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ ప్రెసిడెంట్ తుమ్మల సంధ్యా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబటి వెంకటాచలం పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోహన్ సింగ్, సిద్దూరి సంపత్ రావు, ఏనుగు రాజిరెడ్డి, కనుకుల రజనీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, పృథ్వి, పరికిబండ సందీప్ చారి, సోమేశ్ నాయుడు, రాధిక రెడ్డి, సురేష్ ధర్మకర్, నాగపురి నవీన్, కర్ణాకర్, స్వామి, దీపక్, మురళి, బాలకృష్ణ, రమేష్ బాబు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# సంపాదకీయం

## ఆమె ఆస్తి.. ఆమె ఇష్టం

ఆధునిక సమాజంలో మహిళా సాధికారతకు అసలైన అర్థం ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం. భారతీయ సమాజంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల ఆర్థిక ప్రయాణం కూడా. నేటి ఆధునిక కాలంలో చాలా వరకు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి ఆస్తులు కొంటున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బంధం విడాకుల వరకు వెళ్తే.. మరి వారు ఇద్దరూ కలిసి కొనుగోలు చేసిన ఆస్తి ఎవరిది? అనే ప్రశ్న వివాదంగా మారుతోంది. ఇటీవల '1 ఫైనాన్స్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, విడాకులు తీసుకున్న వారిలో 67 శాతం మంది తాము విడిపోకముందే తీవ్రమైన ఆర్థిక విభేదాలు ఎదుర్కొన్నట్లు తేలింది. అంతేకాకుండా, 43 శాతం కేసుల్లో విడాకులకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో వైవాహిక ఆస్తుల యాజమాన్యంపై చట్టం ఏం చెబుతోంది? ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలను చూద్దాం. టైటిల్ డీడ్ వర్సెస్ కంట్రిబ్యూషన్: చట్టం ఏం చెబుతోంది? 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం, ఆస్తి ఎవరి పేరు మీద ఉంటే వారే యజమాని అనేది ప్రాథమిక సూత్రం. కేవలం పెళ్లి చేసుకున్నంత మాత్రాన భర్త ఆస్తిలో భార్యకు లేదా భార్య ఆస్తిలో భర్తకు సగం వాటా దానంతట అదే రాదు. ఇటీవల అమిష్ అగర్వాలా కేసులో తెలంగాణ హైకోర్టు ఒక స్పష్టమైన తీర్పునిచ్చింది. భర్త పేరు మీద ఉన్న నివాస ఆస్తిలో తనకూ వాటా కావాలని భార్య కోరగా కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'వివాహం జరిగినంత మాత్రాన స్థిరాస్తిపై ఉమ్మడి యాజమాన్యం ఏర్పడదు' అని కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలులో తమ ఆర్థిక భాగస్వామ్యం ఉందనడానికి బ్యాంకు స్టేట్‌మెంట్లు వంటి పక్కా ఆధారాలు చూపాలని న్యాయస్థానం పేర్కొంది. వినీతా సక్సేనా కేసు మినహాయింపు. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో దీనిపై విభిన్నంగా స్పందించింది. వినీతా సక్సేనా వర్సెస్ పంకజ్ పండిట్ (2006) కేసులో ఆస్తి భర్త పేరు మీద ఉన్నప్పటికీ భార్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గృహిణిగా ఆమె అందించిన సేవలు, ఇంటి నిర్వహణలో ఆమె పడిన శ్రమను 'పరోక్ష సహకారం'గా గుర్తించి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 27 కింద ఆమెకు హక్కు కల్పించింది. నేటికీ చాలామందిలో ఆస్తి విషయంలో కొన్ని తప్పుడు అవగాహనలు ఉన్నాయి. 1 ఫైనాన్స్‌లో విల్, ఎస్టేట్ ప్లానింగ్ హెడ్ శ్రద్ధా నీలేశ్వర్ కొన్ని కీలక విషయాలను వివరించారు. తాను తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెళ్లయ్యాక కొన్న ఆస్తిలో భాగస్వామికి ఆటోమేటిక్‌గా 50% వాటా రాదు. 'షమీమా ఫరూకీ వర్సెస్ షాహిద్ ఖాన్ (2015)' కేసు ప్రకారం, ఆస్తిలో నివసించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప, పూర్తి యాజమాన్య హక్కులు ఉండవు. చాలామంది పన్ను ఆదా కోసం ఒకరి పేరు మీదనే ఆస్తులు కొంటారు, కానీ విడాకుల సమయంలో ఇది రెండో వ్యక్తికి చట్టపరమైన ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రస్తుతం 42 శాతం మంది పురుషులు తమ సంపాదనలో సగటున 38 శాతాన్ని భరణం లేదా వివాహ సంబంధిత రుణాలకే వెచ్చిస్తున్నారు. ఇది ఆర్థిక ప్రణాళికలో రికార్డుల ప్రాధాన్యతను చెబుతోంది. నిపుణుల సూచనలు. భవిష్యత్తులో ఆస్తి తగాదాలు తప్పించుకోవడానికి కొనుగోలు సమయంలోనే భార్యాభర్తలిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి. దీనివల్ల సెక్షన్ 80సీ, సెక్షన్ 24(ఎ) కింద ఇద్దరూ పన్ను మినహాయింపు పొందవచ్చు. డౌన్ పేమెంట్స్ లేదా ఈఎంఐలు చెల్లించినప్పుడు ఆ లావాదేవీల రికార్డులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను భద్రపరుచుకోవాలి. ఆస్తిలో ఎవరి వాటా ఎంతో దస్తావేజుల్లోనే పేర్కొనడం ఉత్తమం. వివాహం అనేది నమ్మకంతో కూడిన బంధం అయినప్పటికీ, ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం నేటి కాలంలో అత్యవసరం. చట్టపరమైన చిక్కులు రాకముందే మేల్కొని ఆస్తులకు సంబంధించిన సరైన పత్రాలను సిద్ధం చేసుకోవడం ఇరు పక్షాలకు శ్రేయస్కరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పు ఈ విషయాన్ని మరోసారి ఘంటాపథంగా నొక్కి చెప్పింది. "భార్యకు పుట్టింటి నుండి వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు ఉండదు" అని స్పష్టం చేస్తూ, మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆస్తి హక్కులకు న్యాయస్థానం ఒక గట్టి రక్షణ కవచాన్ని నిర్మించింది. ఈ కేసులో హైకోర్టు ధర్మాసనం అత్యంత కీలకమైన అంశాలను ప్రస్తావించింది. మహిళలు తమ పుట్టింటి (తల్లిదండ్రుల) నుండి వారసత్వంగా పొందిన ఆస్తిపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారని తేల్చి చెప్పింది. ఆ ఆస్తిని ఎవరికి ఇవ్వాలి? ఎప్పుడు అమ్మాలి? ఎవరికి బహుమతిగా ఇవ్వాలి? అనే నిర్ణయం కేవలం ఆ మహిళదే. ఈ ప్రక్రియలో భర్త అనుమతి గానీ, సమ్మతి గానీ అవసరం లేదు. వివాహం జరిగినంత మాత్రాన భార్య ఆస్తిపై భర్తకు సహజసిద్ధమైన హక్కులు లభించవు. హిందూ వారసత్వ సవరణ చట్టంలోని సెక్షన్ 15(2)(జీ) ప్రకారం, ఒక మహిళకు ఆమె పుట్టింటి నుండి వచ్చిన ఆస్తి, ఆమెకు సంతానం లేని పక్షంలో తిరిగి ఆమె తండ్రి వంశానికే చెందాలి తప్ప అత్తగారింటికి కాదు. ఈ వివాదం ఒక ఆసక్తికరమైన మలుపు నుండి మొదలైంది. ఒక మహిళ తనకు తన తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిని తన మనవరాలికి ఇష్టపూర్వకంగా రాసిచ్చింది. అయితే, "భార్య ఆస్తిలో భర్తగా నాకు వాటా ఉండాలి" అంటూ ఆమె భర్త కోర్టు మెట్లు ఎక్కారు. భార్య ఆస్తిపై భర్తకు హక్కు ఉంటుందనే పాతకాలపు ఆలోచనా ధోరణిని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆస్తి ఏ మూలాల నుండి వచ్చిందో, ఆ వంశ గౌరవాన్ని కాపాడటమే చట్టం ఉద్దేశమని కోర్టు స్పష్టం చేసిందిఈ తీర్పు కేవలం ఒక చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాదు, ఇది మహిళల 'ఆర్థిక సార్వభౌమాధికారం' పై వేసిన ముద్ర."మహిళ కేవలం ఇంటిని నడిపే గృహిణి మాత్రమే కాదు.. తన ఆస్తిని పాలించే రాణి కూడా!" పుట్టింటి ఆస్తిని భర్త పేరు మీద మార్చాలని ఒత్తిడి చేసే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక. ఆర్థికంగా మహిళబలంగా ఉన్నప్పుడే సమాజంలో ఆమెకు నిజమైన గౌరవం లభిస్తుంది. ఈ తీర్పు ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

# లండన్‌లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**లండన్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా లండన్‌లోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనలు సమాజానికి శాశ్వత మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేడ్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. అంబేడ్కర్ లండన్‌లో గడిపిన కాలం ఆయన జీవితంలో కీలకమని ఎమ్మెల్యే వివరించారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో ఆర్థిక శాస్త్రం అభ్యసించడంతో పాటు గ్రేస్ ఇన్ లో న్యాయ విద్యను పూర్తిచేసి బారిస్టర్‌గా శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ విద్యాభ్యాసం ఆయనను గొప్ప న్యాయవేత్తగా తీర్చిదిద్దిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థపై లోతైన పరిశోధనలు నిర్వహిస్తూ "ది ప్రాబ్లం ఆఫ్ రూపీ" వంటి ప్రముఖ గ్రంథాన్ని రచించారని గుర్తు చేశారు. యూరప్‌లోని ప్రజాస్వామ్య విధానాలు, సమానత్వ భావనలు ఆయన ఆలోచనలకు బలాన్నిచ్చాయని, భారతదేశంలో అణగారిన వర్గాల కోసం పోరాడే సంకల్పం మరింత పటిష్ఠమైందన్నారు. బ్రిటిష్ పాలనలోని చట్టాలు, విధానాలపై లోతైన అవగాహన పొందడం ద్వారా తరువాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లండన్‌లో విద్య, పరిశోధన, ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్న అంబేడ్కర్, భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదగడానికి అదే పునాది అయిందని తెలిపారు.

# బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ఏఎస్ రావునగర్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** : డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలో జమ్మిగడ్డ చౌరస్తాలోని మహనీయుల ఆలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు మాట్లాడుతూ ఆయన సామాజిక సంస్కర్తగా, రాజనీతిజ్ఞుడిగా, న్యాయ వేత్తగా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రధాన శిల్పిగా సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రతిష్ఠించిన ఆయన ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. మహిళల హక్కులు, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం అంబేడ్కర్ చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. విద్యను సమాజ మార్పుకు ఆయుధంగా మలిచిన గొప్ప నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ జ్ఞానమల టీమ్ ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, సీనియర్ నాయకులు కొమ్ము ఉపేందర్, గోబేరు రమేష్, వెంకటేష్, ముష్వ శ్రీనివాస్ కుమార్, అలాగే జ్ఞానమల టీమ్ సభ్యులు ఎస్ఏ. రహీమ్, నరసింహ, శ్రీనివాస్, నాగేష్, కరుణాకర్, రవి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు






**కుషాయిగూడ, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం కుషాయిగూడ లోని జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు అధ్యక్షత వహించి అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ పితామహుడిగా అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ 135వ జయంతి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు దుర్గ ప్రసాద్, ప్రశాంతి, రాజు లాడే, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తో పాటు న్యాయవాదులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా అంబేడ్కర్ ఆలోచనలు, న్యాయ పరమైన విలువలు నేటి తరానికి మార్గదర్శకమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# సూరారంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(తెలంగాణ దిశ)** :మేడ్చల్ జిల్లా సూరారం రాజీవ్ గృహ ప్రాంతంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా దళిత సేన జిల్లా కో ఆర్డినేటర్ జాజాల రమ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారం రాజీవ్ గృహ ఆటో స్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు, ఆల్ ఇండియా దళిత సేన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేడ్కర్ చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, దళితసేన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్, సాయినగర్ లలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సమానత్వానికి ప్రతీక అని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేడ్కర్ కు ఘనంగా నివాళులు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ)** :మేడ్చల్ నియోజకవర్గ ప్రధాన రహదారిపై ఉన్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు రాజనోళ్ల లక్ష్మి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు.

# వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

**వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు**

**పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..**

విజయవాడ, : వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశుసమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు.

పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై పశు సంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొట్టెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశుపోషకులకు సూచించారు. సామూహిక నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొట్టెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు మేతను తినిపించు కోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చన్నారు.

# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సెన్సార్ బోర్డు సభ్యులుగా మెరుగు మధు నియామకం



**హైదరాబాద్, ఏప్రిల్ 14, (తెలంగాణ దిశ) :** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయానికి అడ్వైజరీ ప్యానెల్ సభ్యులుగా భువనగిరికి చెందిన మెరుగు మధును నియమిస్తూ సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డా. రాహుల్ గోవిల్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ నం. ఎం–11019/1/2025– డిఓ(ఎఫ్ సి) ద్వారా ఈ నియామకం జరిగినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నియామకం మూడు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అమల్లో ఉంటుందని తెలిపారు.

ఈసందర్భంగా అడ్వైజరీ ప్యానెల్ సభ్యులకు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనలు, బయోడేటా ఫారమ్ తదితర వివరాలు కూడా అందజేశారు. ఈనియామకం సినీ రంగానికి సంబంధించి ముఖ్యబాధ్యతగాభావిస్తూ ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మెరుగు మధు మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గాజాలో శవయాత్ర.. కంటతడి పెట్టిస్తున్న చిన్న పిల్లల బొమ్మలాట



గాజా సిటీ: గాజాలో కొందరు చిన్నపిల్లలు తమ బొమ్మతో సరదాగా ఆడిన ఆట చూపరులకు కంటతడి పెట్టిస్తూ అక్కడి విషాద పరిస్థితులకు అద్దం పడుతున్నది. కొంతమంది పిల్లలు కలిసి ఒక బొమ్మను పాడెపై శవాన్ని ఎత్తినట్టు అతి జాగ్రత్తగా పైకెత్తి చిన్న స్ట్రెచ్చర్‌పై ఉంచి, శవయాత్ర మాదిరిగా దానిని మోస్తూ మెల్లిగా నడుస్తుండగా, మరికొందరు మౌనంగా నడుస్తూ వెళ్తున్న వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.ఒక శవయాత్ర పిల్లలకు కొత్త ఆటలా మారిందంటే గాజాలో నెలకొన్న విషాదం, శవయాత్రలు వారికి నిత్యకృత్యంగా మారిన పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఇజ్రాయెల్ దాడులతో ప్రతి రోజూ పదుల సంఖ్యలో పౌరులు మరణించడం, వారి అంతిమ యాత్రలు నిత్యకృత్యంగా మారడంతో పిల్లలు ఈ అంతిమయాత్రనే ఒక కొత్త ఆటగా భావించి ఆనందపడటం నిజంగా దురదృష్టమే.

# ఆడవాళ్లే అంటిపెట్టుకొని!



ఉద్యోగాల్లో మహిళలు స్థిరపడటం కష్టమని, వారు త్వరగా సంస్థను వదిలి వెళ్లిపోతారని కార్పొరేట్ వర్గాలు భావిస్తుంటాయి. అందుకే, మహిళా ఉద్యోగులపై పెట్టుబడి పెట్టడానికి అనాసక్తి చూపిస్తాయి. కానీ, వాస్తవ పరిస్థితులు, సంఖ్యలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఉద్యోగాన్ని, సంస్థను అంటిపెట్టుకొని ఉండటంలో మహిళలే ముందున్నట్లు తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. పురుషులతో పోలిస్తే.. ఆడవాళ్లే 36 శాతం ఎక్కువకాలం ఒకే సంస్థలో కొనసాగుతున్నట్లు వెల్లడైంది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ 'సాలరీ సే'.. అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. ఇందుకోసం సుమారు 47,800 ఈపీఎఫ్‌వో రికార్డులను విశ్లేషించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన నివేదిక లో.. అనేక ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది. మహిళలు నగటు న 10.6 నెలలు ఒకే ఉద్యోగంలో కొనసాగుతున్నట్లు అధ్యయనంలో తేలింది. ఈ విషయంలో పురుషులు కేవలం 7.8 నెలలు మాత్రమే కొనసాగుతున్నారట. ఇక ఉద్యోగంలో చేరిన మొదటి ఆరు నెలల్లోనే రాజీనామా చేసేవారిలో మాత్రం పురుషులే ముందున్నారు. దాదాపు 44శాతం మంది.. తొలి దశలోనే సంస్థను వదిలేస్తున్నారు. అదే మహిళల్లో 36శాతం మంది కొత్త ఉద్యోగాలను వెతుక్కుంటున్నారట. దీనిని బట్టి మహిళలు ఉద్యోగంలో ఎక్కువ స్థిరత్వాన్ని ప్రదర్శిస్తున్నారని అర్థమవుతున్నది. అయితే, మహిళలు ఎక్కువ కాలం ఉద్యోగంలో ఉంటున్నప్పటికీ, మొత్తం కార్మిక శక్తిలో వారి ప్రాతినిధ్యం తక్కువగానే ఉంటున్నది. ప్రధానంగా ఐటీ రంగంలో మహిళల శాతం 13.2శాతం మాత్రమే ఉన్నది. ఇక మహిళల ప్రాధాన్యం ఎక్కువగా ఉన్న రంగాల్లో విద్యారంగం ముందున్నది. ఇక్కడ 20.3 శాతం మంది మహిళలు పనిచేస్తున్నట్లు అధ్యయనం గుర్తించింది. తయారీ, నిర్మాణ రంగాలలో ఆడవాళ్లకు ఉపాధి లభించడమే కష్టంగా ఉన్నది. కేవలం 3.2 నుంచి 3.6శాతం మాత్రమే ఇక్కడ మహిళలు పనిచేస్తున్నట్లు తేలింది. ఈ నివేదిక.. మరోచేదు నిజాన్నికూడా బయటపెట్టింది.

35నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు.. ఉద్యోగాలను వదిలివేసే రేటు ఎక్కువగా ఉన్నది. ఈ సమయంలో 19.5 శాతం మంది మహిళలు సంస్థలను వీడుతుంటే..పురుషుల వాటా 12.4 శాతం ఉన్నది. వివాహం, పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతలు వంటి సామాజిక అంశాలే.. మహిళలు ఉద్యోగాలు మానేయడానికి ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది. మొత్తానికి మహిళలుఉద్యోగాల్లో రిస్క్ తీసుకోరని, ఎక్కువ కాలం ఉండలేరనే అపోహలను.. ఈ అధ్యయనం పటాపంచలు చేసింది.

# హిందుత్వ ముద్ర కోసం భూమన ఆరాటం



**తిరుపతి,తెలంగాణ దిశ :** ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తిక రంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది.తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతి లోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు.ఈ విషయం తెలుసుకు న్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలుజరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆ దంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు.వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహించిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు. అయితే, ఈ లోపే ప్రభుత్వం మారిపోవడం, తదుపరి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపో వడంతో ఆ పక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వ్యక్తిగత స్థాయిలో ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రస్తుతం తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదంలో అప్పటి టీటీడీ బోర్డు పైనా, వైసీపీ ప్రభుత్వం పైనా హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరిగ్గా ఇలాంటి క్లిష్ట సమయంలో భూమన ఇలాంటి మత పునఃస్వీకరణ కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతు న్నారు.వైసీపీపై పడిన 'హిందూ వ్యతిరేక' ముద్రను తొలగిం చుకోవడానికి భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకమే. మత మార్పిడి చేసుకున్న దంపతులు భూమన కృషిని కొనియాడుతున్నప్పటికీ.. సాధారణ భక్తులు, రాజకీయ ప్రత్యర్థులు దీనిని కేవలం డ్యామేజ్ కంట్రోల్ చర్యగానే చూస్తున్నారు.

# కాప్రాలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు







కాప్రా, ఏప్రిల్ 14,(తెలంగాణ దిశ) : కాప్రాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ కాప్రా యువ నాయకుడు ఎస్. విభాకరన్ (బాబీ) ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి నేత ఎన్ వివిఎస్ ప్రభాకర్ ఆదేశాల మేరకు బీజేపీ కాప్రా యువ నాయకుడు ఎస్. విభాకరన్ (బాబీ) ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విభాకరన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడైన అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని, రాజ్యాంగంలో ఆయన ఇచ్చిన అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని సూచించారు. యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలనుస్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల వల్ల బడుగు బలహీన వర్గాల వారు కూడా అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా మానవత్వం, సేవాభావం వంటి అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతిబింబించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ పార్టీ అంటే సాధారణంగా ఒక అభిప్రాయం అందరికీ ఉంది. అదే అపరిమితమైన స్వేచ్ఛ ఆ పార్టీలో ఉంటుంది. ఎవరైనా తమ సొంత అభిప్రాయాలను ఏ వేదిక మీద అయినా హాయిగా చెప్పవచ్చు. అది కాంగ్రెస్ పార్టీలో ప్లస్ అదే మైనస్ కూడా. అంతర్గత ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ని మించిన పార్టీ వేరొకటి లేదు. అయితే అసంతృప్తులు అయినా అయినా పార్టీ వేదికల మీద నాలుగు గోడల మధ్యన చెబితేనే బాగుంటుంది. కానీ బాహాటం అయితే పార్టీ ప్రభుత్వం రెండూ ఇబ్బందుల్లో పడతాయని అంటున్నారు.ఈసారి బడ్జెట్ సెషన్ లో కాంగ్రెస్ కి కొంత ఇరకాటం ఏర్పడే విధంగా సన్నివేశాలు కనిపించాయి. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని అదే ఇతర ప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పెండింగులో పెడుతున్నారని వాపోయారు. అంతే కాదు ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. అంతటితో ఊరుకోలేదు, తన నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు సాగడం లేదని అచ్చం విపక్షం గొంతుకతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గం నిధులు ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఒక విధంగా కోమటిరెడ్డి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేశాయని అంటున్నారు ఇక శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమ కారులకు ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. వారికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని రెండేళ్ళు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారని అలాగే ఉద్యమ కారులకు నెలకు పాతిక వేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారులు లేకపోతే సీఎం అయినా మంత్రులు అయినా ఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరూ తమ సొంత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితిలో ప్రభుత్వం పడింది అని అంటున్నారు. జీవన్ రెడ్డితో మొదలు : ఇక సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ మీద తీవ్ర విమర్శలు చేసి పార్టీ వదిలి వెళ్లారు. పార్టీలో ఉంటూ ఈ ఇద్దరూ ఒకింత అసంతృప్తితోనే ప్రభుత్వం మీద విమర్శలు చేశారు అని అంటున్నారు. ఇంకా చాలా మంది తమలోపల అసంతృప్తిని దాచుకున్నారు..

# తమ్ముళ్లలో అసంతృప్తి

**నెల్లూరు,తెలంగాణ దిశ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అయిపోతుంది. పవర్‌లోకి వచ్చాం సరే..పదవుల మాటేమిటని తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తూనే ఉన్నారు. నామినేటెడ్ పోస్ట్ అయినా, పార్టీ పదవి అయినా..పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు..ఆ తర్వాత వైసీపీతో సహా వివిధ పార్టీల నుంచి వచ్చి టీడీపీలో చేరిన లీడర్లకు..పదవులు దక్కుతుండటం..తెలుగు తమ్ముళ్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. అసలే కూటమి పొత్తులో భాగంగా షేరింగ్‌లో పదవులు దక్కడం లేదన్న ఫీలింగ్‌లో ఉంటే..వలస నేతలను పెద్దపీట వేస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.తెలుగు భాషా పాఠాలుమరీ ముఖ్యంగా వైసీపీ లీడర్లకు పదవులు కట్టబెట్టడాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేక ..అధిష్టానంకు ఫిర్యాదులు చేస్తున్నార ట. జంపింగ్‌లను నమ్మి పదవులు కట్టబెడితే పార్టీని ముంచేస్తారని చెబుతున్నా రట. దీంతో పార్టీ, లోకల్‌గా నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీ హైకమాండ్ ఒత్తి ళ్లు ఫేస్ చేయాల్సి వస్తోందట. ఓవైపు సీనియర్లు..ఇంకోవైపు క్యాస్ట్ ఈక్వేషన్స్, మరోవైపు పార్టీ కోసం కష్టపడ్డోళ్లు, పార్టీని నమ్ముకుని వచ్చిన నేతలు ..ఇలా అందరికి పదవులు ఇవ్వడం ఇబ్బందిగానే ఉందట.టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో..ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న అసంతృప్తి బయటపడిందని అంటున్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారట సైకిల్ పార్టీ నేతలు. పార్టీలో సంస్థాగతంగా పదిహేను ఏళ్ల నుంచి సేవ చేస్తున్నామని..ఆస్తులను అమ్ముకుని కూడా పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకులు ఉన్నారని, అలాంటి వారికి పదవులు ఇవ్వాలని సూచించారట. క్షేత్రస్థాయిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు వంటి పదవులను వైసీపీ నుంచి వచ్చిన కొందరికి ఎమ్మెల్యేలు సిఫారసు చేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారట. తమ ఎమోషన్స్‌కు విలువ ఇవ్వకుండా పదవులు ఇచ్చేస్తే ఎలా అని క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది.ఒకటి రెండు చోట్ల నుంచి పార్టీకి ఫిర్యాదులు కూడా అందాయట. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పార్టీపై ప్రేమ ఉంటుందా? లేక పదవులపైనే ప్రేమ ఉంటుందో అధిష్టానం ఆలోచించుకోవాలని కూడా సూచనలు చేశారట. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారట. అయితే ఎమ్మెల్యేల సిఫారసులకే పార్టీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంతో సమస్య వచ్చి పడిందంటున్నారు.

ఈ క్రమంలోనే కొన్ని పొరపాట్లు జరిగాయని అటు చంద్రబాబు, ఇటు లోకేశ్ అలర్ట్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక నుంచి అలా జరగదు. మాది భరోసా అంటూ లీడర్లకు భరోసా ఇచ్చారట చంద్రబాబు, లోకేశ్. పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు టీడీపీ అధినేత. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తాను దూరం పెడతానని తేల్చి చెప్పడం వెనుక కారణం అదేనంటున్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. ఇక వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. క్యాడర్, లీడర్లే టీడీపీ భవిష్యత్ నాయకులన్న లోకేశ్.. గ్రామ స్థాయి నాయకుడు బాగా పనిచేస్తే పొలిట్ బ్యూరోలో కూర్చోబెడుతా మంటున్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని కూడా చెబుతున్నారు.

# జాతీయ స్థాయిలో వైసీపీ ఏకాకి



న్యూఢిల్లీ,: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026 పార్లమెంటులో ఆమోదం పొందడం జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల రాజకీయ వ్యూహానికి తగిలిన కోలుకోలేని దెబ్బ. దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ అమరావతికి మద్దతుగా నిలిచాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగా మిగిలిపోయింది. జాతీయ స్థాయి లో ఆ పార్టీకి కనీసం గళం కలిపే మిత్రులు లేకపోవడం జగన్ రాజకీయ పరపతి ఏ స్థాయిలో పడిపోయిందో స్పష్టం చేస్తోంది. గతంలో ఢిల్లీ వేదికగా జగన్ నిర్వహించిన ధర్నాలకు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటివి సంఘీభావం తెలిపాయి. కానీ అమరావతి బిల్లు విషయంలో అవే పార్టీలు వైసీపీకి కనీస మద్దతు కూడా ప్రకటించలేదు. రాజ్యసభలో కీలక బిల్లుల సమయంలో బీజేపీకి అండగా నిలిచిన జగన్, అవసరమైనప్పుడు ఇండియా కూట మి నేతలను సంప్రదించడంలో విఫలమయ్యారు. ఈ ద్వంద్వ వైఖరి వల్ల జాతీయ నేతలు జగన్ రెడ్డిని నమ్మకూడదని నిర్ణయించుకున్నారు. ఫలితంగా పార్లమెంటులో వైసీపీ వాదన వినిపించడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు.మూడు రాజధానుల నినాదంతో ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు పార్లమెంటు సాక్షిగా బలపడ్డాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా జగన్ ప్రతిపాదించిన మూడు రాజధానుల సిద్ధాంతాన్ని దేశవ్యాప్త పార్టీలు ఏకగ్రీవంగా తిరస్కరించినట్లయింది. వైసీపీ ఎంపీలు సభలో నిలబడి తమ వాదన వినిపించే ధైర్యం చేయలేకపోయారు. చర్చ నుంచి వాకౌట్ చేసి పారిపోవడం జగన్ పంతానికి ఎదురైన పరాజయంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం. కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన తర్వాత జగన్ తన అవసరాలకు తగ్గట్టుగా అటు బీజేపీకి, ఇటు విపక్షాలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏ పక్షానికీ ఆయన పూర్తిస్థాయి మిత్రుడు కాలేకపోయారు. అమరావతి బిల్లు రూపంలో ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన సమయం వచ్చేసరికి ఏ ఒక్క పార్టీ కూడా వైసీపీ పక్షాన నిలబడలేదు. ఒకప్పుడు చక్రం తిప్పాలని భావించిన నేతకు ఇప్పుడు ఢిల్లీలో కనీసం మాట వినే నాథుడు లేని స్థితి రావడం ఆశ్చర్యకరం.అమరావతి బిల్లు ఆమోదం పొందడం ద్వారా జగన్ ఐదేళ్ల పాలన, ఆయన రాజకీయ చాణక్యం రెండూ విఫలమయ్యాయని తేలిపోయింది. ఇది కేవలం రాజధాని అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో వైసీపీ జాతీయ రాజకీయాల్లో ఎదుర్కోబోయే గడ్డు పరిస్థితులకు ముందస్తు హెచ్చరిక. రాష్ట్రంలో అధికారం కోల్పోయి, కేంద్రంలో మిత్రులు లేక వైసీపీ ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. సొంత పార్టీ నేతలు సైతం జాతీయ స్థాయిలో ఎదురైన ఈ అవమానాన్ని చూసి నిర్వేదంలో మునిగిపోయారు. ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం ఏపీకి ఒకే రాజధాని ఉండాలని, అమరావతికి న్యాయం జరగాలని కోరడం జగన్ రెడ్డికి వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే జాతీయ స్థాయిలో కూడా మద్దతు లభించదని ఈ పరిణామం రుజువు చేసింది. ఐదేళ్ల పాటు సాగించిన వింత ప్రయోగాలు ఏపీ ప్రతిష్ఠను దిగజార్చడమే కాకుండా, వైసీపీని రాజకీయంగా ఏకాకిని చేశాయి.


# కుర్చేసుకొని ప్రాజెక్టును పూర్తి చేస్తానన్న కేసీఆర్ కు కుర్చీ దొరకలేదా..?

**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** కుర్చీ వేసుకుని కూర్చొని మూడేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ను పూర్తి చేస్తానన్న కేసీఆర్ కు ఇక్కడ కూర్చుని ప్రాజెక్టు పూర్తి చేయడానికి కుర్చీ దొరకలేదా అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మహ బూబ్ నగర్జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాకు ఏమీ చేయని హరీశ్ రావు శుక్రవారం విహారయాత్ర తరహాలో జిల్లాకు వచ్చి కొడంగల్, మక్తల్ ప్రాజెక్టుల గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిపోయాడని ఆయన విమర్శించారు. మూడు సంవత్సరాల్లో పూర్తి చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న ప్రేమ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై లేదన్నారు. దాదాపు 10 సంవత్సరాలు పాలించినా ప్రాజెక్టు పూర్తి చేయలేదని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయం లో ఆదర బాదరాగా వచ్చి ఒక్క పంపుతో నీళ్ళను వదలి ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని విమర్శించిన నీకు, గ్యారెంటీల అమలు, జరుగుతున్న అభివృద్ధి కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ వంటివి అనేక సంక్షేమ పథకాలు కళ్లకు కనిపిస్తలేవా అని నిలదీశారు. 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల




రూపాయలు వారి ఖాతాలో జమ చేశామని, రైతు భరోసా, బోనస్, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేదలను ఆదుకున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లా ప్రజలను మోసం చేసి ఏం మోహం పెట్టుకొని వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నా వని, వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా సిగ్గు రాలేదని ఆయన దుయ్యబట్టారు. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఫోటో షూట్ కోసం పాలమూరు ప్రాజెక్టు ను ప్రారంబించినట్లు నటించి ప్రజలను మోసం చేయడానికి చూశారని, అయినా ప్రజలు నమ్మలేదని ఆయన విమర్శించారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల పాదాలు తడుపుతామని సంజీవ్ ముదిరాజ్ అన్నారు.

# బ్లూ బ్యూటీ.. ఆర్టెమిస్‌కు చిక్కిన అందమైన భూమి



ఫ్లోరిడా: బ్లూ రంగులో మెరుస్తున్న భూమికి చెందిన అద్భుతమైన ఫోటోలను నాసా రిలీజ్ చేసింది. ఆర్టెమిస్-2లో ప్రయాణిస్తున్న ఆస్ట్రోనాట్స్ ఆ పిక్స్‌ను తీశారు. చంద్రుడిని చుట్టి వచ్చేందుకు ఆర్టెమిస్2 వెళ్తున్న విషయం తెలిసిందే. అయితే మిషన్ కమాండర్ రీడ్ వైజ్‌మ్యాన్ అద్భుతమైన భోగోళ పిక్స్‌ను తీశారు. జాబిలి దిశగా వెళ్తూ వెళ్తూ.. అందమైన భూమిని కూడా షూట్ చేసినట్లు ఆస్ట్రోనాట్స్ తెలిపారు. తొలిఇమేజ్‌కు హల్లో, వరల్డ్ అని పేరు పెట్టారు. అట్లాంటిక్ సముద్రం లో నీలి రంగులో కనిపిస్తున్న దృశ్యం ఆకట్టుకుంటోంది. సూర్యుడి వల్ల స్వల్పంగా మెరుస్తున్నట్లుగా కనిపిస్తూ.. ఇక ధ్రువాల వద్ద గ్రీన్ రంగులో ఆరాలు విరజిమ్ముతున్న ఫోటో థ్రిల్ చేస్తోంది. ఆ ఫోటోలో భూమి తలకిందుగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. పశ్చిమ సహారా, ఐబీరియా ద్వీపకల్పం ఆ పిక్‌లో ఎడమ వైపు ఉన్నాయి. ఇక తూర్పు వైపున దక్షిణ అమెరికా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక భూమి కింద భాగంలో దివ్యంగా వెలుగుతోన్న స్పాట్‌ను వీనస్ గ్రహంగా నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. ట్రాన్స్ లూనార్ బర్నింగ్ జరిగిన తర్వాత అంటే,భూ కక్ష్యను ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్ వీడిన తర్వాత ఈ పిక్స్ తీశారు.ఆర్టెమిస్‌లో ఉన్న నలుగురు వ్యోమగాములు సుమారు 2 లక్షల మైళ్లకు పైగా దూరం ప్రయాణించనున్నారు. నాసా అంచనాల ప్రకారం ఏప్రిల్ 6వ తేదీన చంద్రుడి అవతలి వైపున ఆర్టెమిస్ రౌండ్ కొట్టి రానున్నది. మళ్లీ ఆ వ్యోమనౌక భూమిపై దిగనున్నది. భూకక్ష్య దాటగానే వ్యోమగాములందరూ ఆర్టెమిస్ కిటికీలకు అతుక్కుపోయినట్లు మిషన్ స్పెషలిస్టు జెర్మీ హన్సెన్ తెలిపారు. జాబిలి వెలుతురులో మిరుమిట్లు గొల్పుతున్న అందమైన భూమిని వీక్షిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఆర్టెమిస్ వ్యోమగాములు భూమి నుంచి సుమారు లక్షా 80 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించారని, ఇంకా చంద్రుడికి సుమారు రెండున్నర లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. సోమవారం నాటికి వాళ్లు డెస్టినేషన్ చేరుకుంటారన్నారు.

# యశ్వంతరావు పేటలో గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు

**జగిత్యాల,తెలంగాణ దిశ :**జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ గ్రామ సభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన సంక్షేమ పథకాల గురించి ఎంపీడీవో అధికారులు ఎమ్మార్వో అధికారులు పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గురించి వివరిస్తూ ప్రజలకు ఎలాంటి లోటుబాట్లు ఉన్న సరి చేస్తామంటూ ఇంతవరకు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొత్త రేషన్ కార్డులు దివ్యాంగులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోట రైస్డ్ వెహికల్స్, అందించడం జరిగింది. సన్నబడ్లకు 500 బోనస్ క్వింటలకు ఒక్కంటికి ఇలాంటి లాభదాయకమైనటువంటి ఎన్నో ఉచిత పథకాలు అందిస్తున్నది. ఈ మధ్యలో మహిళా సంఘాలకు కార్యక్రమ వేషాలకు నూతన భవన నిర్మాణాలు కూడా




అందిస్తున్నదంటూ తెలియజేశారు. గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధి కొరకు ఏం ఏమి లోటుబాట్లు అవసరం ఉన్నా సంబంధిత అధికారులకు ఆన్లైన్లో అప్లై చేసుకుని లబ్ధి పొందాలంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉరిమెట్ల లక్ష్మి బుచ్చయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీనివాస్ గ్రామ వార్డ్ మెంబర్స్ ఎంపీడీవో అధికారులు ఎమ్మార్వో అధికారులు అంగన్వాడి ఆశ వర్కర్లు వివో మేడం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**కొమురవెల్లి,తెలంగాణ దిశ :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బుర్గోజు స్వరూప ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు రెండు రోజుల పాటు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ పాల్గొన్నారు రాష్ట్ర మరియు జిల్లా పదాధికారులు పాల్గొని పలు అంశాలపై మార్గదర్శనం చేశారు అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కార్యకర్తలకు



పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి జనగామ జిల్లా ఉపాధ్యక్షు లు దండ్యాల లక్ష్మారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి జిల్లా సీనియర్ నాయకులు బల్లశ్రీనివాస్ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్ పుట్ట కనకయ్య మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్ ఈగ కనకయ్య కోశాధికారి సంపత్ రెడ్డి కొంతం రాజు బాలమణి మల్లికార్జున్ పాండు టౌన్ బూత్ అధ్యక్షులు బిక్షపతి చారి శ్రీనివాస్ చారి సీనియర్ నాయకులు రమణరెడ్డి కిష్టంపేట ఉప సర్పంచ్ పేర్ల శ్రీలత వెంకటేష్ వార్డ్ మెంబర్స్ రవికుమార్ అనిల్ మండల సీనియర్ నాయకులు అనిల్ హరీష్ రాజు బీజేవైఎం అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన







**భద్రాద్రి,తెలంగాణ దిశ :** భద్రాద్రి జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమ స్యలపై వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాల ని ఆదేశించారు. మొదట గా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో ప్రస్తుతం 3 ఇళ్లు రూఫ్ స్థాయికి చేరుకున్నట్లు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని ప్రత్యక్షం గా తనిఖీ చేసి, పనుల నాణ్యత, వినియోగి స్తున్న సామాగ్రి, ఎదురవుతు న్న సమస్యలపై ఆరా తీశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నఈ పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి నాణ్యమైన గృహాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహి స్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, బయాలజీ వంటి విషయాల్లో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యుత్ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన నేపథ్య ంలో, ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు మద్దెల వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన కలెక్టర్, సాగు విధానం, దిగుబడి, ఆదాయం వంటి అంశాలపై రైతుతో చర్చించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. మండలంలో 400 ఎకరాల లక్ష్యానికి గాను 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ల్యాబ్, మందుల గది తదితరాలను పరిశీలించారు. రోగు లకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వాటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి,అత్యవసర సేవలపైవివరాలు సేకరించారు. అనం తరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా "క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని త్రాగునీటి పరిస్థితిపై విచారించిన కలెక్ట ర్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, ఎండాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా సమీక్షించారు. మొబైల్ సిగ్నల్ సమస్యలపై విచారించగా కొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వ్యవసాయ రంగంపై సమీక్షలో భాగంగా మండలంలో సాగు అవుతున్న పంటల వివరాలు తెలుసుకున్నారు. నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల ద్వారా సాగునీటి అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ప్రతి మహిళను సంఘాల్లో సభ్యురాలిగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపోవడంతో పాటు ఆహార నాణ్యత లోపాలు తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, అన్ని పాఠశాలలను నిరంతర తనిఖీలు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శాంతారావును హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ కోసం హత్య.. నిందితుడిని రిమాండ్ కి తరలింపు

**కామారెడ్డి,తెలంగాణ దిశ :** సెల్ ఫోన్ కోసం తోటి కూలినే హత్య చేసి పరారైన నిందితుడిని పట్టుకొని శనివారం అరెస్ట్ చేసే రిమాండ్ కి తరలించినట్టు కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్యరెడ్డి తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె మీడియాకి వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. గత ఫిబ్రవరి 12న రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, కామారెడ్డి బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయం పై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో మహారాష్ట్రలోని అర్ని తలోక్ జిల్లా పంగిడి కి చెందిన నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె బాధితుడైన శ్రీనివాస్ (కూలీ) ముఖం, ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కింద పడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్, రూ.300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు.

ఈ విషయం పై బస్టాండ్ కంట్రోలర్ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా.. అతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్ స్పెక్టర్ నరహరి, ఏఎస్ఐ రంగా రావు, కానిస్టేబుళ్లు కమలాకర్, రాజు, సంపత్ అభినందించారు.

# పరగడుపునే బెల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?



బెల్లాన్ని సహజసిద్ధమైన పద్ధతిలో తయారు చేస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే తీపి తినాలనుకునే వారు చక్కెరకు బదులుగా బెల్లం తింటే మంచిదని వైద్య నిపుణులు కూడా చెబుతుంటారు. అయితే రోజూ బెల్లం తినడం కష్టం అనుకునే వారు బెల్లాన్ని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. ఈ విధంగా బెల్లం నీళ్లను తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. చిన్న బెల్లం ముక్కను రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను సేవించాలి. దంతాలను తోముకున్న తరువాతే ఈ నీళ్లను తాగాలి. ఉదయం బెల్లం నీళ్లను సేవిస్తే శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు.


రోగాల నుంచి రక్షణ..: బెల్లం నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. జీర్ణాశయంలో ఎంజైమ్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. బెల్లం నీళ్లను తాగడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్‌లోని కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు బెల్లం నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాటం చేస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బెల్లంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

రక్తహీనతకు ఔషధం..: బెల్లంలో ఉండే ఐరన్, ఫోలేట్ మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. వారిలో నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తగ్గిస్తాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తాయి. అలాగే ఈ నీళ్లను తాగడం వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. బెల్లంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బెల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బెల్లం నీళ్లను తాగడం వల్ల లభించే మినరల్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరిసేలా చేస్తాయి.

రాత్రి కూడా తాగవచ్చు..: బెల్లం నీళ్లను ఉదయం తాగడం వీలు కాదు అనుకునే వారు రాత్రి పూట భోజనం చేసిన తరువాత లేదా నిద్రకు ముందు తాగవచ్చు. అయితే బెల్లం శరీరంలో వేడిని పెంచుతుంది. కనుక బెల్లం నీళ్లను చల్లగా తాగితే మేలు. ఈ నీళ్లను తాగితే కొందరికి పడకపోవచ్చు.

విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ నీళ్లను తాగకపోవడమే మంచిది. నాణ్యమైన బెల్లంతో తయారు చేసిన నీళ్లనే తాగాలి. బెల్లం క్వాలిటీగా లేకపోయినా కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పని ముగిసిన తరువాత బెల్లం నీళ్లను తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. ఇలా బెల్లం నీళ్లను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# గుండె ఇలా పదిలం



గుండె ఆరోగ్యం కోసం రాత్రికి రాత్రే జీవితాన్ని పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న, స్థిరమైన మార్పులు.. మీ హృదయాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అందుకోసం కింది చిట్కాలను పాటిస్తే సరి.. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల నడక.. గుండె ఆరోగ్యాన్ని రెట్టింపు చేస్తుంది. నాలుకకు నచ్చేలా కాదు.. మనసుకు నచ్చేలా తినండి. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ.. కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులకు ఆహారంలో చోటివ్వండి. నిద్రకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ప్రతిరోజూ రాత్రిపూట 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర ఉండేలా చూసుకోండి. ధూమపానం, మద్యపానం అలవాటు ఉంటే.. వెంటనే మానేయండి. ఇంట్లో ఎవరైనా ధూమపానం చేస్తుంటే.. వారికి దూరంగా ఉండాలి. ఒత్తిడి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవడానికి యోగా, ధ్యానం లాంటివి ప్రయత్నించండి.

# ఈ బెర్రీలను ఎప్పుడైనా తిన్నారా..?

## వీటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!

బెర్రీలు.. ఈ పండ్ల పేరు చెప్పగానే మనకు స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, బ్లూబెర్రీల వంటి పండ్లు గుర్తుకు వస్తాయి. కానీ బెర్రీల్లో ఇంకా అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో రొవాన్ బెర్రీలు కూడా ఒకటి. ఇవి చూసేందుకు చిన్నపాటి చెర్రీ పండ్ల మాదిరిగా ఉంటాయి. ఇవి మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలోనే లభిస్తాయి. రొవాన్ బెర్రీలను డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ విక్రయిస్తారు. అయితే రొవాన్ బెర్రీలలో పారాసోర్బిక్ యాసిడ్ ఉంటుంది. కనుక ఈ పండ్లను నేరుగా తినకూడదు. కాస్త ఉడకబెట్టి లేదా డ్రై ఫ్రూట్స్ రూపంలో తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లను నేరుగా తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుందని అంటున్నారు. ఇక రొవాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

డయాబెటిస్ ఉన్నవారికి వరం..: రొవాన్ బెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రొవాన్ బెర్రీలలో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గేలా చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆల్కహాల్‌కు చెందిన ఒక సమ్మేళనం. ఇది షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు రొవాన్ బెర్రీలను తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ బెర్రీలు తియ్యగా ఉన్నప్పటికీ వీటిల్లో ఉండే సార్బిటాల్ కారణంగా వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లను వరంగా చెప్పవచ్చు.

మలబద్ధకానికి ఔషధం..: రొవాన్ బెర్రీలు సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. రొవాన్ బెర్రీలలో ఫినోలిక్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. రొవాన్ బెర్రీలలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మన శరీరంలో చేరే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు నిర్మూలించబడతాయి. ముఖ్యంగా ఇ.కోలి వంటి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. దీంతో అనేక వ్యాధుల రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.



వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..: రొవాన్ బెర్రీలలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. లుటీన్ అధికంగా ఉంటుంది. దీని వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. రొవాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే వాపులు తగ్గుతాయి. దీంతో గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలా రొవాన్ బెర్రీలను తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# సంతాన సఫలతకు వడదెబ్బ

మాతృత్వ మాధుర్యాన్ని కోరుకునే స్త్రీలకు హీట్‌వేవ్ (వడగాలి) ఉపద్రవంలా మారింది. విపరీతమైన ఎండ మహిళల పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, వేడి వాతావరణం, వడగాలుల కారణంగా మానసికంగా, శారీరకంగా స్త్రీలలో ఒత్తిడి పెరుగుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు.

అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువసేపు గురికావడం వల్ల కార్టిసాల్ వంటి ఒత్తిడిని పెంచే హార్మోన్ల ఉత్పత్తి పెరగడం, స్త్రీలలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ వంటి హార్మోన్లపై ప్రభావం చూపుతున్నట్టు పేర్కొంటున్నారు. ఈ హార్మోన్ల అసమతుల్యత కారణంగా రుతుక్రమ సమస్యలు ఉత్పన్నమవుతున్నట్టు చెప్పారు. దీని ప్రభావం అండాల విడుదల (ఓవులేషన్)పై పడుతున్నదని.. ఈ రెండు అంశాలు గర్భధారణకు సవాలుగా మారుతున్నట్టు వెల్లడించారు. వేసవిలో జరిగే ఈ మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటే ఇంబాలెన్స్ (అసమానతల)ను గుర్తించవచ్చని వైద్యులు అంటున్నారు.

వేసవిలో శరీరం నుంచి చెమట ద్వారా ఎక్కువ ఫ్లూయిడ్స్‌ను కోల్పోతారు. కాబట్టి, ఎప్పటికప్పుడు శరీరానికి అవసరమైన ద్రవ పదార్థాలను తగిన మొత్తంలో తీసుకోవాలని సూచిస్తున్నారు. వీర్యం అండాన్ని చేరడానికి సహాయపడే గర్భాశయ శ్లేష్మం హైడ్రేషన్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. శ్లేష్మం తక్కువగా ఉన్నా.. లేదా మందంగా ఉన్నా.. అది వీర్యం కదలికకు ఆటంకం కలిగిస్తుందని తెలిపారు. గర్భధారణ కోరుకునే మహిళలు వడగాలుల సమయంలో ప్రతీరోజు 8 నుంచి 10 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగడం ద్వారా సంతాన సామర్థ్యం పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

నిద్ర, పౌష్టికాహారంc పునరుత్పత్తికి దోహదపడే హార్మోన్లను నియంత్రించే ప్రక్రియలో నిద్ర కీలక పాత్ర వహిస్తుంది. అయితే, వేసవిలో స్త్రీలకు తగినంత నిద్రపట్టడం కష్టంగా మారుతుంది. నిద్రలేమి కారణంగా మెలటోనిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గి అది అండాల విడుదలపై ప్రభావితం చూపుతుందని వైద్యులు తెలిపారు. అందుకే నిద్రపోయేటప్పుడు యూవీ కిరణాలు, సూర్యకాంతి, వేడిని నిరోధించే బ్లాక్ అవుట్ కర్టెన్లు, కాటన్ బెడ్‌షీట్లతోపాటు గది చల్లగా ఉండేలా చూసుకోవాలి. సంతానోత్పత్తికి కంటినిండా నిద్ర కీలకమని సూచిస్తున్నారు. వేసవిలో ప్రయాణాలు కూడా కొన్నిసార్లు రుతుచక్రాన్ని దెబ్బతీస్తాయని.. ప్రయాణాలతో కలిగే ఒత్తిడి కూడా అండాల విడుదలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



వడగాలుల సమయంలో వేడి కారణంగా ఆకలి తగ్గుతుంది. దీంతో కొన్నిసార్లు తక్కువ పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటారు. సంతానోత్పత్తి పౌష్టికాహారంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, స్త్రీలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి: ఫోలిక్ యాసిడ్, ఐరన్, జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి ముఖ్యమైన పోషకాలు ఆరోగ్యకరమైన అండాల అభివృద్ధికి దోహదపడతాయి. అందువల్ల, ఆయా కాలాల్లో లభించే పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. హైడ్రేటింగ్ సమస్యలను తప్పించుకోవడానికి కొబ్బరినీళ్లు క్రమం తప్పకుండా తాగాలి. వేసవిలో ఎండవేడి మానసిక ఆరోగ్యంపై సైతం ప్రభావితం చూపుతుంది.గర్భందాల్చడానికి ప్రయత్నిస్తున్న స్త్రీలు అప్పటికే భావోద్వేగ ఒత్తిడికి లోనవుతారు. అదనంగా వేసవి కారణంగా ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. ఇలాంటప్పుడు సోషల్ మీడియాకు దూరంగా ఉండటం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటికి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్లు తప్పనిసరిగా వాడాలని, హైడ్రేటెట్‌గా ఉండాలని సూచించారు.

# ఈ చిట్కాలను పాటిస్తే మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి



చర్మం, శిరోజాల తరువాత చాలా మంది అందంగా కనిపించాలని కోరుకునే అవయవాల్లో పెదవులు మూడో స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మహిళలు ఎక్కువగా పెదవుల అందానికి ప్రాధాన్యతను ఇస్తుంటారు. పెదవులు అందవిహీనంగా కనిపిస్తే ఎవరికీ మనశ్శాంతిగా ఉండదు. పెదవులు పొడిబారడం లేదా నల్లగా మారడం, కాంతిని కోల్పోవడం వంటివి జరుగుతుంటాయి. ఇందుకు అనేక కారణాలుఉంటాయి. అయితే పెదవుల అందానికి ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలు అవసరం లేదు. మన ఇంట్లోఉండే పదార్థాలతోనేఅత్యంత సహజసిద్ధం గా పెదవులను అందంగా మార్చుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెదవులను అందంగా మార్చడంలో చక్కెర, తేనె ఎంతగానో ఉపయోగపడతాయి. రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసి పెదవులపై మసాజ్ చేసినట్లు రాయాలి. దీంతో మృత చర్మ కణాలు పోతాయి. పెదవులు కాంతివంతంగా మారి అందంగా కనిపిస్తాయి. ఈ చిట్కాను వారంలో 2 సార్లు పాటించాలి. తేనె..: పెదవులను అందంగా మార్చడంలో కొబ్బరినూనె కూడా పనిచేస్తుంది. ఈ నూనెను చాలా మంది శిరోజాల సంరక్షణకు ఉపయోగిస్తుంటారు. కానీ కొబ్బరినూనెను రాయడం వల్ల పెదవులు కూడా అందంగా మారి రక్షించబడతాయి. రాత్రి పూట నిద్రకు ముందు కొద్దిగా కొబ్బరినూనెను పెదవులకు మసాజ్ చేసినట్లు రాయాలి. ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు మృదువుగా మారుతాయి. సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. పెదవులు పొడిబారడం తగ్గుతుంది. తేనె పెదవులకు తేమను అందిస్తుంది. తేనెను కొద్దిగా తీసుకుని పెదవులకు రాసి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే పెదవులు అందంగా మారుతాయి. పెదవులపై ఉండే నలుపుదనం పోతుంది. మృత చర్మ కణాలుతొలగిపోయిపెదవులు కాంతివంతంగా కనిపిస్తాయి.

బీట్ రూట్ జ్యూస్..: పెదవులపై బీట్‌రూట్ జ్యూస్‌ను అప్లై చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. కొద్దిగా బీట్ రూట్ జ్యూస్‌లో ముల్లంగి రసం కలిపి పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే మీ పెదవులపై ఉండే నలుపుదనం తగ్గిపోతుంది. మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి మారుతాయి. కలబంద గుజ్జును కొద్దిగా తీసుకుని పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. కలబందలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు పెదవుల వాపులను తగ్గించి ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. దీంతో పెదవులు సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. రాత్రి పూట పెదవులపై కాస్త నెయ్యిని రాసి ఉదయం కడిగేస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. అయితే నెయ్యిని ఉపయోగించే ముందు కాస్త వేడి చేస్తే మంచిది. పాలు, గులాబీల మిశ్రమం..: రాత్రంతా గులాబీ పువ్వుల రెక్కలను పాలలో వేసి నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మిశ్రమాన్ని మెత్తని పేస్ట్‌లా చేయాలి. దాన్ని పెదవులపై రాయాలి. 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పింక్ రంగులోకి సహజసిద్ధంగా మారిపోతాయి. రాత్రి పూట నిద్రకు ముందు పెదవులపై బాదంనూనెను రాస్తున్నా ప్రయోజనం ఉంటుంది. పెదవులు సురక్షితంగా ఉంటాయి.

# పాదాలు పదిలం



శరీరంలో అన్ని భాగాలపై దాడి చేసే వ్యాధి డయాబెటిస్. ఈ వ్యాధి కారణంగా రక్తంలో ఉండే అధిక చక్కెర స్థాయిలు కండ్లు, కిడ్నీలు, గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. అయితే, ఈ అవయవాలు మాత్రమే కాదు మధుమేహ వ్యాధిగ్రస్తుల పాదాలకు కూడా ముప్పు పొంచి ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో పాదాల సమస్యలు చాలానే ఉంటాయి. దీన్నే డయాబెటిక్ ఫూట్ అంటారు. ఈ సమస్యకు నిర్ణీత సమయంలో చికిత్స తీసుకోకపోతే పాదాల్లో పుండ్లు (అల్సర్లు) ఏర్పడతాయి. కాబట్టి, పొరపాటున కూడా డయాబెటిక్ ఫూట్ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

నిజానికి మధుమేహ: వ్యాధిగ్రస్తుల్లో అధిక చక్కెర స్థాయిలు కాలక్రమంలో నాడులను ధ్వంసం చేస్తాయి. దీన్ని డయాబెటిక్ న్యూరోపతి అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో పాదాలకు తగినంతగా రక్త ప్రసారం జరగదు. దీంతో పాదాల్లో నొప్పి, గాయాలను గుర్తించడం కష్టమైపోతుంది. కొన్నిసార్లు ఈ గాయాలు తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. అవి తగ్గడానికి చాలా సమయం పడుతుంది కూడా!

లక్షణాలు: పాదాలు, వేళ్ల దగ్గర తిమ్మిర్లు, మొద్దుబారినట్టు ఉండటం. కాళ్లలో మంట లేదంటే తీవ్రమైన నొప్పి. తొందరగా నయం కాని పుండ్లు, బొబ్బలు. ఎక్కడో ఓ చోట గాయం. పాదాల చుట్టూతా ఎర్రగా కందిపోవడం, వాపు. పాదాల్లో పగుళ్లు, పొడి చర్మం, రక్తస్రావం. చర్మంపై గాఢమైన నల్లటి మచ్చలు. గాయం నుంచి దుర్వాసన, రసి కారడం. పాదాల్లో ఏదైనా అవకరం.

నివారణ ఎలా?: పాదాలను శుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. గోళ్లు కత్తిరించుకుని, శుభ్రంగా ఉంచుకోవాలి. పాదాలపై పులిపిర్లు, గాయాలు, మంటగా ఉండటం లాంటివాటిని గమనిస్తూ ఉండాలి. పాదాలను గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి. వేళ్ల మధ్య భాగాన్ని పొడిగా ఉంచుకోవాలి. పాదాలకు అసౌకర్యంగా ఉండని తగిన షూస్‌నే ధరించాలి. ధూమపానం చేయొద్దు. ఉట్టి కాళ్లతో నడవకూడదు. వీటికి అదనంగా రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుకోవాలి. చక్కెర స్థాయులను క్రమం తప్పకుండా పరీక్షించుకుంటూ ఉండాలి. వైద్యుడి సలహాలను అనుసరించాలి.



## అయోమయంలో వైసీపీ..

# చిక్కుల్లో జగన్!

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత సున్నితమైన, కీలక మైన అమరావతి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యూహాత్మక తప్పిదం చేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. 2019-24 మధ్య మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి, ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకున్న తర్వాత కూడా ఆ పార్టీ తన పంథాను మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. తాజాగా లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే ఏపీ పునర్విభ జన సవరణ బిల్లు-2026 ఆమోదం పొందిన వేళ.. జగన్ మోహన్ రెడ్డి తెరపైకి తెచ్చిన మావిగన్ అనే కొత్త ప్రతిపాదన ఆ పార్టీని మరింత రాజకీయ రక్షణలో పడేసింది.మచిలీ పట్నం, విజయవాడ, గుంటూరులను కలిపి మావిగన్ అనే గ్రోత్ కారిడార్‌ను రాజధానిగా జగన్ ప్రతిపాదించడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. అయితే, పార్లమెంట్ సాక్షిగా అమరావతికి శాసనపరమైన గుర్తింపు దక్కిన ఈ తరుణంలో ఇలాంటి ప్రతిపాదన లు చేయడం చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం లాంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమరావతి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మాత్రమే కాదు, అది పార్లమెంట్ ఆమోదించిన చట్టం. జగన్ భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా తన వ్యక్తిగత కార్యాలయాలను ఎక్కడైనా పెట్టుకోవచ్చు కానీ, రాజధానిని తరలించడం అనేది ఇప్పుడు అసాధ్యమైన ప్రక్రియగా మారింది.రాజధాని విషయంలో వైసీపీ అనుసరిస్తున్న దోబూ చులాట ఆ పార్టీ క్యాడర్‌ను కూడా గందరగోళానికి గురిచేస్తోంది. ఒకవైపు అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెబుతూనే, మరోవైపు పార్లమెంట్‌లో బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేయడం ద్వారా తమ ద్వంద్వ వైఖరిని బయటపెట్టుకున్నారు. ఈ సమయం లో అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించి, కేవలం అక్కడ జరుగుతున్నట్లుగా తాము భావిస్తున్న అవినీతి పై మాత్రమే పోరాటం చేసి ఉంటే వైసీపీకి రాజకీయంగా మైలేజీ దక్కేది. కానీ, ఇప్పుడు మావిగన్ వంటి కొత్త పేర్లతో గందరగోళం సృష్టించడం వల్ల ప్రజల్లో ఆ పార్టీ విశ్వస నీయత మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది.అమరావతిని స్మశానంఅని, గ్రాఫిక్స్ అని ఎద్దేవా చేసిన నేతలే, ఇప్పుడు రాజధాని హోదా కల్పించడాన్ని తప్పుపడుతున్నారు. సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు వంటి వారు అన్నీ అమరావతికే చేస్తే మేము అడుక్కుతినాలా? అని చేస్తున్న వ్యాఖ్యలు ప్రాంతీయ విద్వేషా లను రేకెత్తించేలా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను కట్టడి చేయకుం డా, జగన్ కూడా అదే బాటలో ప్రయాణించడం ఆయన రాజకీయ భవిష్యత్తుకే ముప్పు తెచ్చేలా ఉంది. అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే ముద్ర ఇప్పటికే పడటంతో, రాజకీయాల్లో టైమింగ్ చాలా ముఖ్యం. కేంద్రం అమరావ తికి నిధులు ఇవ్వడమే కాకుండా చట్టబద్ధత కూడా కల్పిస్తున్నప్పుడు, దానికి క్రెడిట్ రాకుండా చూడటం లేదా ఆ క్రెడిట్‌లో భాగస్వామ్యం కావడం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ వైసీపీ వ్యూహకర్తలు జగన్ చేత చట్టాన్ని సవరించలేరా అనే వ్యాఖ్యలు చేయించడం ద్వారా తాము అభివృద్ధి నిరోధకులమనే సంకేతాలు పంపారు. పోతరాజు తనను తాను కొట్టుకున్నట్లుగా, కేవలంపంతం కోసమే రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడుతున్నామనే అభిప్రాయం ప్రజల్లో కలిగేలా ఈ మావిగన్ రాజకీయం సాగుతోందన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన
### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు



**విశాఖపట్నం,తెలంగాణ దిశ :** అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి : కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి,తెలంగాణ దిశ :** జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు . జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించ బడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహి ంచబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించా రు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు. అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

# టీఆర్‌ఎస్ పేరు వాడేసుకుంటారా

హైదరాబాద్,,తెలంగాణ దిశ :టీఆర్‌ఎస్ (తెలంగాణ రాష్ట్రసమితి).. ఒకప్పుడు గ్రామ గ్రామాన నినదించిన పేరు.. వినిపించిన పేరు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ఆవిర్భావం వరకు.. కూడా టీఆర్ ఎస్ తెలంగాణ పల్లె నుంచి పట్నం వరకు ప్రజల నరాల్లో జీర్ణించుకుపోయింది. పూర్తిస్థాయి పేరు పలకడం రాని వారు కూడా 'టీఆర్‌ఎస్' జపం చేసిన రోజులు ఇంకా గుర్తుండే ఉన్నాయి. టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల వరకు టీఆర్ ఎస్ పార్టీనే ఉంది. ఆ తర్వాత.. దానిని బీఆర్ ఎస్‌గా మార్పు చేశారు. .. ఇప్పుడు ఈ 'టీఆర్ ఎస్' పేరును వినియోగించుకునే దిశగా కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ప్రస్తుతం టీఆర్ ఎస్ ఖాళీగా ఉందని.. దానిని ఎవరూ వినియోగించుకోవడం లేదని.. దీనిని ఎవరైనా వినియోగించుకునే సౌకర్యం ఉందని కవిత వ్యాఖ్యానించారు. దీనిని బట్టి.. ఆమెస్థాపించ బోయే కొత్త పార్టీకి ఈ పేరు పెట్టినా ఆశ్చర్యంలేదన్న వాదన వినిపిస్తోంది వాస్తవానికి కొన్ని రోజుల కిందట.. కవిత.. తన పార్టీ పేరును తెలంగాణ 'జాగృతి'గానే పేర్కొన్నారు. ఈ పేరునే కేంద్ర ఎన్నికల సంఘంలో నమోదు చేసేందుకు ఇచ్చినట్టు ప్రచారం కూడాఉంది. కానీ, ఇంత లోనే ఆమె తనదైన శైలిలో వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి కంటే.. 'టీఆర్‌ఎస్' పేరు ఇప్పటికే ప్రజలకు చేరువైన నేపథ్యంలో ప్రజల నాలుకలపై ఒకప్పుడు పెద్ద ఎత్తున కదలాడిన పేరు కూడా కావడంతో ఆ పేరునే ఆమె ఓన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని నర్మగర్భంగా చెప్పుకొచ్చిన కవిత.. "పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా" అని వ్యాఖ్యానించారు. టీఆర్‌ఎస్ పేరు ఫ్రీ అయిందని అన్నారు. ఈ పేరును ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే.. తాను తీసుకుంటున్నట్టుగా ఆమె స్పష్టం చేయలేదు. ఇదిలావుంటే.. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని కవిత వెల్లడించారు. తాము ఏ బీహార్‌కు చెందిన వ్యక్తుల సలహాలను తీసుకునేది లేదన్నారు. సో.. దీనిని బట్టి కవిత పార్టీ 'టీఆర్ ఎస్' అయ్యే అవకాశం ఉందన్న చర్చకు తెరలేచింది.

# ఒరాకిల్ లో ఏం జరుగుతోంది




**హైదరాబాద్,,తెలంగాణ దిశ :** టెక్ దిగ్గజం ఒరాకిల్ ఒకేసారి 30 వేల మంది ఉద్యోగులపై వేటు వేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఊచకోత రాబోయే రోజుల్లోనూ కొనసాగనున్నాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామం ఇప్పుడు భారతదేశంలోని టెక్ హబ్‌లలో కొత్త భయాందోళనలు రేకెత్తిస్తోంది. కంపెనీలు అనుసరిస్తున్న లేఆఫ్ ల కారణంగా ఐటీ నిపుణులు తమ భారీ పెట్టుబడులను పున:సమీక్షించుకుంటున్నారని తద్వారా రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం పడబోతున్నట్లు బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.రెండు దశాబ్దాలుగా భారత్‌లో నెక్స్ట్ లెవల్ గా దూసుకుపోయిన భారత ఐటీ సెక్టార్ వృద్ధి వేగంగా ఇటీవల నెలకొన్న పరిణామలతో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. ఒరాకిల్ ఇండియా తరహా పరిణామాలు ఇతర కంపెనీల్లోనూ కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే దేశంలోని ఐటీ నగరాలపై తీవ్ర ప్రభావం పడబోతున్నట్లు తెలుస్తోంది. ఐటీ రంగంలో వచ్చిన ఆదాయం ప్రధానంగా బెంగళూరు, హైదరాబాద్ , పూణే, ఎన్ సీఆర్ నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం బలపడటాని వెన్నెముకగా నిలిచింది. కానీ తాజా లే ఆఫ్ లతో ఈ పరిస్థితులు తారుమారు అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో భారీ ధరలు పెట్టి ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.. ఇప్పుడు తమ ఈఎంఐలను చెల్లించేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇక ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారు రేపు తమకు కూడా ఇదే పరిస్థితి రావొచ్చనే భయంతో తమ నిర్ణయాలను వాయిదా వేసుకునే అవకాశాలు ఉండనుంది.ఐటీ రంగంలో వస్తున్న పెనుమార్పులు ఇప్పుడు సామాన్యుడి సొంతింటి కలపై కోలుకోలేని దెబ్బ తీస్తుండగా ఏఐ ప్రభావం ఐటీ రంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టుతోంది. ఆటోమేషన్ వల్ల ఐటీ కంపెనీల రాబడిలో 2 నుంచి 3 శాతం తగ్గుదల ఉండవచ్చని ఐసీఐసీఐ డైరెక్ట్ అంచనా వేసింది. 2026లో ఇప్పటివరకు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 25 శాతం పడిపోయింది. గతంలో అమెరికా డెవలపర్ల కంటే భారతీయ డెవలపర్లు తక్కువ శాలరీలకే లభిస్తారనే ఆలోచనలతో ఐటీ కంపెనీలు నడిచాయి. కానీ ఇప్పుడు ఏఐ కోడింగ్ ఏజెంట్లు విద్యుత్ ఖర్చుతోనే పని పూర్తి చేస్తున్నాయి. దీనివల్ల టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజాలకు ముప్పు పొంచి ఉందని 'సిట్రిని రీసెర్చ్' నివేదిక హెచ్చరించింది. దీంతో రాబోయే రోజుల్లో ఐటీ సెక్టార్ ఎలా ఉండబోతోంది? తద్వారా ఆ రంగంలోని ప్రభావం ఇతర రంగాలపై ఎలా పడబోతోంది అనేది ఉత్కంఠ రేపుతోంది.

# రాజ్యంగేతర శక్తిగా ఐఏఎస్..

హైదరాబాద్, : సాధారణంగా మనం రాజకీయ నాయకులను అత్యంత శక్తివంతులైన వారిగా భావిస్తుంటాం.. వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని అనుకుంటాం. కానీ రాజకీయ నాయకులను మించిపోతున్నారు నేటి కాలంలో అధికారులు. ముఖ్యంగా కొంతమంది బ్యూరో క్రాట్ లు సమాంతర వ్యవస్థను నడిపిస్తున్నారు. గతంలో ఇలా ఉండేది కాదు. ఇప్పుడు రాజకీయ నాయకులకు సంపాదన మీద విపరీతమైన యావ పుట్టింది కాబట్టి.. అక్రమ అర్జనకు అధికారుల అండ కావాలి కాబట్టి.. అటువంటి అధికారులు తమకు తాముగా స్వీయ శక్తిని పెంచుకొని వ్యవస్థలకు మించి ఎదుగుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఓ మంత్రి కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగర శివారులో ఓ గ్రామంలో భూముల కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఆ భూములను ఇవ్వకపోతే వారిని అంతం చేస్తారని బెదిరించినట్టు వార్తలు వినిపించాయి. వారికి ప్రతిపక్ష పార్టీ అండగా నిలిచింది. వారు ఇచ్చిన ఆధారాలను విలేకరుల ఎదుట ప్రదర్శించింది. ఆ మంత్రి కుమారుడు.. బంధువులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.. ఈ నేపథ్యంలో ఆ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడు ఓ ఐఏఎస్ అధికారి గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఆ అధికారి మంత్రి కుటుంబ సభ్యులతో మిలాఖత్ అయ్యారని.. ఆయన అండదండలతోనే మంత్రి కుటుంబ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆ ప్రతిపక్ష నాయకుడు ఆరోపించారు.. ఆ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆ అధికారి పేరును పదేపదే ప్రస్తావించిన నేపథ్యంలో.. ఆయన గురించి విస్తృతంగా చర్చ జరుగుతుంది. ఇప్పటి అధికార పార్టీలోనే కాదు.. గత అధికార పార్టీలోనూ ఆ సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య భూమిక పోషించారు. నాడు ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులో ఆ ఐఏఎస్ అధికారి తనకు అనుకూలంగా నిబంధనలు మార్చారు. భూములను మొత్తం నచ్చిన వాళ్లకు కట్టబెట్టారు. ఏళ్ల తరబడి ఆయన అదే పోస్టులో ఉన్నారు.. ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకొని.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం మాత్రమే కాదు.. సొంత ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారు.. అప్పట్లో ఓ రాజకీయ పార్టీకి ఆ అధికారి భారీగా విరాళం కూడా ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి.నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ అధికారి రెవెన్యూ విభాగంలో కింగ్ పిన్ మాదిరిగా వ్యవహరించాడు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన అదే శాఖలో కొనసాగుతున్నాడు. అంతేకాదు అంతకుమించి అనే స్థాయిలో దోపిడికి పాల్పడుతున్నాడు. సదరు అధికారి గురించి ఇటీవల ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కీలక నాయకుడు చేసిన ఆరోపణలు నూటికి నూరు శాతం నిజం. కాకపోతే, ఆ ప్రతిపక్ష నాయకుడు తెలంగాణ ప్రభుత్వంలో షాడో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా..ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. నాడు ఆ అధికారితో సదరు కీలక ప్రతిపక్ష నాయకుడు చెట్టా పట్టాలు వేసుకొని తిరిగాడు.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

### డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్
### పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన

కువైట్ సిటీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువం టి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెల్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెల్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది.

జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లతో పొంచి ఉన్న ప్రమాదం!

**తుర్కయంజాల్,తెలంగాణ దిశ :** జీ హెచ్ ఎం సి ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ లే దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రజల ప్రాణాలకు పెను ముప్పుగా మారింది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ల వద్ద హెచ్చరిక బోర్డులు, చుట్టూ కంచె ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నివాస ప్రాంతాలు, స్కూల్స్, కాలనీల మధ్యలో భద్రతా చర్యలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని మన్నెగూడ కాలనీ రోడ్ నెంబర్ 7 లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లో కనబడుతున్నాయి. అలాగే రోడ్ నెంబర్ 10 లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె, హెచ్చరిక బోర్డులు లేకుండా ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ స్కూల్‌కు వచ్చే, వెళ్లే చిన్నారులు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరగా వెళ్లాల్సి వస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదు. చిన్నపిల్లలు అవగాహన లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌కు సమీపంలో ఆడుకోవడం, తాకే అవకాశం ఉండటంతో కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే స్పందించే అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కనబడుతుంది. కూత వేటు దూరంలో ఇబ్రహీంపట్నం విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికంగా విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సినిమా

## కమెడియన్ నుంచి హీరోగా సత్య కొత్త అవతారం




టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య ఇప్పుడు హీరోగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మోస్ట్ డిమాండబుల్ కమెడియన్‌గా కొనసాగుతున్న ఆయన, 'జెట్లీ' అనే చిత్రంతో కథానాయకుడిగా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇప్పటికే వివాహ భోజనంబు సినిమాతో హీరోగా తన సత్తా చాటిన సత్య, ఈసారి మరింత వినోదం, థ్రిల్ మిక్స్‌తో 'జెట్లీ'గా రాబోతున్నారు. ఈ చిత్రాన్ని రిథేష్ రానా దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు.

'మత్తు వదలరా' సినిమాతో సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా నిలిచిన వీరిద్దరూ మళ్లీ చేతులు కలపడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా 'సత్య ఈజ్ నాట్ జెట్లీ' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటలో సత్య తన డ్యాన్సింగ్ స్కిల్స్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఇన్నాళ్లు కామెడీతో నవ్వించిన ఆయన, ఇప్పుడు గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో కొత్త కోణాన్ని చూపించారు. తాను కేవలం కమెడియన్ మాత్రమే కాదు, మంచి డాన్సర్ కూడా అని నిరూపించారు.ఈ పాటను కాల భైరవ స్వరపరచగా, సాయి సోమయాజులు చమత్కారమైన సాహిత్యం అందించారు. శ్రావణ భార్గవి ఎనర్జిటిక్ వాయిస్‌తో పాటకు మరింత హైలైట్ తీసుకొచ్చారు. సత్య అన్‌ప్రెడిక్టబుల్ పర్సనాలిటీని ప్రతిబింబించేలా ఈ పాట లిరిక్స్ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సినిమాలో మిస్ యూనివర్స్ ఇండియా టైటిల్ విన్నర్ రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. సత్యతో కలిసి ఆమె చేసిన డ్యాన్స్ మూమెంట్స్, గ్లామర్ ఈ పాటలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొరియోగ్రాఫర్ విజయ్ పోలాకి కంపోజ్ చేసిన స్టెప్పులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ సినిమాలో వెన్నెల కిషోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతలు చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దామల్లు భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ , ఈ తాజా సాంగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. కామెడీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలగలిపిన ఎంటర్‌టైనర్‌గా 'జెట్లీ' ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ హింట్ ఇస్తున్నారు. త్వరలో ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు సమాచారం.మొత్తం మీద, సత్య హీరోగా మరోసారి తనను తాను నిరూపించుకునే కీలక ప్రాజెక్ట్‌గా 'జెట్లీ' నిలవనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## 'భూత్ బంగ్లా' రిలీజ్ వాయిదా




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా' విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.మొదటగా ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ డేట్‌ను వాయిదా వేసి ఏప్రిల్ 17కు మార్చారు. అయినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని అభిమానులకు ప్రత్యేక సర్ప్రైజ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ 16 రాత్రి 9 గంటల నుంచే స్పెషల్ షోలను ప్రదర్శించనున్నట్లు సమాచారం. ఇప్పటికే 'భూత్ బంగ్లా' సెన్సార్ ప్రక్రియ పూర్తి చేసుకుని U/A సర్టిఫికేట్ పొందింది. సెన్సార్ బోర్డు నుంచి క్లియర్ అయిన ఈ సినిమా నిడివి 2 గంటల 55 నిమిషాలుగా ఉంది. సాధారణంగా హారర్ సినిమాలకు ఈ స్థాయి నిడివి ఎక్కువగా అనిపించినా, ఇందులో కామెడీ అంశాలు బలంగా ఉండటంతో ప్రేక్షకులకు బోర్ అనిపించదని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హారర్, కామెడీ మిశ్రమంతో రూపొందిన ఈ చిత్రం ప్రియదర్శన్ స్టైల్‌లో వినోదాన్ని పంచేలా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. అక్షయ్ కుమార్ కామెడీ టైమింగ్, భయానక సన్నివేశాలు కలిసి ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టనున్నాయి. 'భూత్ బంగ్లా' విడుదల వాయిదా పడినప్పటికీ, స్పెషల్ షోలతో ముందుగానే ప్రేక్షకుల ముందుకు రావడం సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. రిలీజ్ తర్వాత ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. కాగా, కొన్నాళ్లుగా బాలీవుడ్‌లో సరైన విజయాలు రాకపోవడంతో ఇప్పుడు ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.


## ధనుష్‌తో మళ్లీ నటించాలని ఉంది అంటూ సంయుక్త మీనన్



సౌత్ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగిన సంయుక్త మీనన్, తన నటనతో పాటు పాత్రల ఎంపికలోనూ ప్రత్యేకత చూపిస్తూ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, కథా బలమున్న సినిమాలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళ సినిమా పాప్‌కార్న్ ద్వారా 2016లో సినీ ప్రయాణం ప్రారంభించిన సంయుక్త, అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. టాలీవుడ్‌లో ఆమె ఎంట్రీ భీమ్లా నాయక్ సినిమాతో జరిగింది. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నటించి మంచి గుర్తింపు సంపాదించారు. అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష వంటి వరుస హిట్ చిత్రాలతో సంయుక్త స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఈ సినిమాల విజయాల తర్వాత ఆమెను టాలీవుడ్‌లో 'లక్కీ బ్యూటీ'గా పిలవడం ప్రారంభమైంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ రహస్యం అని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో, ధనుష్‌తో కలిసి పని చేసిన అనుభవాన్ని సంయుక్త గుర్తు చేసుకున్నారు. సార్ చిత్రంలో ఆయన సరసన నటించిన ఆమె, ధనుష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ధనుష్‌తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్లో చాలా తక్కువగా మాట్లాడతారు. కానీ కెమెరా ముందుకు వచ్చేసరికి తన పూర్తి శక్తిని చూపిస్తారు. ఒక స్క్రిప్ట్‌ను ఆయన ఎంచుకుంటే అందులో తప్పకుండా ప్రత్యేకత ఉంటుంది అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో మళ్లీ ధనుష్‌తో కలిసి నటించాలని తన కోరికను వ్యక్తం చేశారు. తాను మళ్లీ స్క్రీన్ షేర్ చేయాలనుకునే నటుల జాబితాలో ధనుష్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటారని స్పష్టం చేశారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన సార్ (తమిళంలో 'వాతి') చిత్రం 2023లో విడుదలై ఘనవిజయం సాధించింది. ఈ సినిమాలో సంయుక్త 'మీనాక్షి' అనే బోటనీ లెక్చరర్ పాత్రలో ఒదిగిపోయి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న అసమానతలను ప్రతిబింబిస్తూ, పేద విద్యార్థుల కోసం పోరాడే జూనియర్ లెక్చరర్ కథగా ఈ చిత్రం మంచి స్పందన పొందింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదలై ?100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. జీవీ ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం కూడా సినిమాకు పెద్ద ప్లస్ అయింది. ముఖ్యంగా 'మాస్టారు మాస్టారు' పాట భారీ హిట్‌గా నిలిచింది.

## 'రామాయణ'లో కాజల్ అగర్వాల్ పాత్రపై అందరిలో ఆసక్తి








టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన కాజల్ అగర్వాల్, వివాహం అనంతరం సినిమాల ఎంపికలో మార్పులు చేస్తూ, ఇప్పుడు మరింత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నారు. ఇటీవల భగవంత్ కేసరి, కన్నప్ప వంటి చిత్రాల్లో నటించిన ఆమె, ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న రామాయణ సినిమాలో భాగమవుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్నారు. పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. గత కొంతకాలంగా ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటిస్తున్నారని వస్తున్న వార్తలను తాజాగా ఆమె స్వయంగా ధృవీకరించారు. రీసెంట్‌గా సోషల్ మీడియా వేదికగా కాజల్ అగర్వాల్ 'రామాయణం' గ్లింప్స్‌ను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగింది. ఇప్పుడు యావత్ ప్రపంచం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోనుంది. ఇలాంటి గొప్ప సినిమాలో భాగమవడం నాకు గర్వంగా ఉంది" అంటూ ఆమె రాసుకొచ్చారు. ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచుతోంది. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. అలాగే సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో, యష్ రావణాసురుడిగా కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని నిర్మాత నమిత్ మల్హోత్రా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయనుండగా, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఏది ఏమైన, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో కనిపించనున్న వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఆమె నటనపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం కాజల్ షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?"



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు. సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు.

ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215